క్లుప్తంగా

నూతన కమిటీ నియామకం



నూతన సభ్యులతో సమితి నాయకులు

ఇబ్రహీంపట్నం రూరల్: ఎస్సీ వర్గీకరణే అంతిమ లక్ష్యంగా పని చేస్తామని ఎమ్మార్పీఎస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షుడు సిద్దాపురం శ్రీకాంత్ అన్నారు. ఆదివారం మండల పరిధి తులేకలాన్ గ్రామంలో సమితి గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోడ రాజు, ఉపాధ్యక్షుడిగా దయ్యాల దయాకర్, కార్యదర్శులుగా ధర్మతేజ, సుధాకర్, కోశాధికారిగా దశరథ, ప్రచార కార్యదర్శులుగా సుర్జీత్, ప్రభాకర్, సలహాదారులుగా మహేందర్, విజయ్, స్వామి, అనిల్, కమిటీ సభ్యులుగా అజయ్, శివ, బి.మహేందర్, రాంచరణ్, మైసయ్య, రమేష్, నర్సింహ, జంగయ్య, అనిల్‌లను నియమించారు.

కార్మికుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం



కార్మికులకు హెల్త్ రిపోర్టులు అందజేస్తున్న నాయకులు

కడ్తాల్: కార్మికుల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు చల్లా సురేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధి వంపుగూడలో ఆదివారం భవన నిర్మాణ కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 12 రకాల టెస్టులు చేసి, రిపోర్టులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. లేబర్‌కార్డు, బీమా ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, వాటిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అశోక్, కార్మికులు కృష్ణయ్య, రాములు, జంగయ్య, యాదయ్య, చెన్నమ్మ, రాములమ్మ, మౌనిక, లక్ష్మీ, పూజ, రాధిక, లక్ష్మమ్మ, శారద ఉన్నారు.

బీజేపీ బలోపేతమే లక్ష్యం



నూతన సభ్యులను సన్మానిస్తున్న శంకర్‌నాయక్

కడ్తాల్: పార్టీ బలోపేతమే లక్ష్యంగా శ్రేణులు పని చేయాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర నాయకుడు శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన పార్టీ మండల అధ్యక్షుడు దోనాదుల మహేశ్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కౌన్సిల్ సభ్యుడు శ్రీశైలం గౌడ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. పార్టీ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు సాయిలాల్‌నాయక్, నాయకులు మాన్యనాయక్, లక్ష్మణ్‌నాయక్, కుమార్, కరుణాకర్, సాయి ప్రభు, అంజయ్య ఉన్నారు.

చదువుతో పాటు ఆటల్లో రాణించాలి



కర్కస్‌తండాల్లో టోర్నీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

ఆమనగల్లు: చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలం మెదక్‌పల్లి, కర్కస్‌తండాలలో ఆదివారం క్రికెట్ టోర్నీ ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. ఆటగాళ్లు ఎంచుకున్న క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. నాయకులు రఘురాములు, డేవిడ్, సుదర్శన్‌రెడ్డి, యాదయ్య, కృష్ణ, ఎస్ఐ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సభ్యుడికి సన్మానం

ఆమనగల్లు: బీజేపీ నాగర్‌కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన ఆమనగల్లు కౌన్సిలర్ లక్ష్మణ్‌తో పాటు.. పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రంరెడ్డిలను ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆచారిని కౌన్సిలర్ సన్మానించారు. ఇందులో పార్టీ నాయకులు దుర్గాప్రసాద్, రాఘవేందర్, రవిరాథోడ్, శేఖర్, వెంకటేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

తప్పని నిరీక్షణ

బస్‌షెల్టర్లు లేక ప్రయాణికుల పాట్లు

- నిలువ నీడ లేదు.. కూర్చునే పరిస్థితి లేదు
- రోడ్డుపైనే ప్రజల పడిగాపులు



కర్కల్‌పహాడ్‌లో బస్సు కోసం రోడ్డుపై నిలబడిన ప్రయాణికులు

కడ్తాల్: గ్రామీణ ప్రాంతాలపై ఆర్టీసీ చిన్నచూపు చూస్తోంది. ఇప్పటికే పట్టణ, మండల కేంద్రాల నుంచి పల్లెలకు అరకొర బస్సులు నడిపిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న సంస్థ.. ఆ వచ్చే బస్సు కోసం ఎదురు చూసే ప్రయాణికుల కోసం బస్‌షెల్టర్ల ఏర్పాటులో పూర్తిగా విఫలమయిందని పలువురు పేర్కొంటున్నారు. నిలువ నీడ లేక.. కూర్చునే పరిస్థితి లేక.. ఎండైనా, వానైనా సమయ పాలన లేకుండా ఎప్పుడు వస్తుందో తెలియని బస్సుకోసం రోడ్డుపైనే పడిగాపులు కాయాల్సి వస్తుందని వాపోతున్నారు.

రోడ్డు విస్తరణలో తొలగింపు..

మండల పరిధిలో గతంలో మైసిగండి, కర్కల్ పహాడ్ గ్రామాల్లో బస్సు షెల్టర్లు ఉండేవి. వాటిని రహదారి విస్తరణలో తొలగించారు. ఈ ప్రాంతాలు జాతీయ రహదారిపై ఉండటంతో బస్టాప్ లేక.. బస్సుకోసం జనం రోడ్డు పక్కనే నిరీక్షిస్తున్నారు. మక్తమాధారం, రావిచేడ్ వంపూగూడ, న్యామతాపూర్, చల్లంపల్లి, రేఖ్యతండా తదితర గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఆయా గ్రామాలు, పరిసర ప్రాంతాల వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు తదితర పనుల నిమిత్తం ప్రజలు ఇలా నిత్యం అనేక మంది మండల కేంద్రం కడ్తాల్, ఆమనగల్లు, హైదరాబాద్ నగరాలకు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో సరైన బస్టాప్‌లు లేక.. వచ్చే బస్సుకోసం రోడ్లపైనే వేచి చూస్తున్నారు. కొన్ని గ్రామాల్లో బస్టాప్‌లు ఉన్నప్పటికీ.. నిర్వహణ లోపంతో శిథిలావస్థకు చేరుకున్నాయి.

పట్టించుకోని ఆర్టీసీ



గ్రామంలో బస్‌షెల్టర్ ఉండేది. ఏడేళ్ల క్రితం రోడ్డు విస్తరణలో దానిని తొలగించారు. అప్పటి నుంచి నిలువనీడ లేక ప్రయాణికులు బస్సు కోసం రోడ్డుపైనే నిలబడుతున్నారు. అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఆర్టీసీ అధికారులు, పాలకులు స్పందించి గ్రామాల్లో బస్టాప్‌లు నిర్మించాలి.

–రమేశ్, కర్కల్‌పహాడ్

రవాణా కష్టాలు తీర్చాలి

ఏ విధంగా చూసినా దినదినాభివృద్ధి చెందుతున్న పల్లె ప్రాంతాలకు, ఇప్పటికీ రవాణా సౌకర్యం సరిగా లేక ఆయా ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బస్సులు లేక, ఎప్పుడో వచ్చే బస్సు కోసం ఎదురు చూసేందుకు ప్రాంగణం లేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. విధిలేక, తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ.. గమ్యం చేరుకుంటున్నారు. ప్రభుత్వం, పాలకులు, ఆర్టీసీ అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో లేని చోట బస్‌షెల్టర్లను నిర్మించడంతో పాటు.. శిథిలావస్థలో ఉన్నవాటిని ఆధునికీకరించి, బస్సుల సంఖ్యను పెంచి రవాణా కష్టాలను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

కమనీయం.. రంగనాథస్వామి కల్యాణం



ఉత్సవ మూర్తులకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తరలివచ్చిన భక్తజనం

కడ్తాల్: గోదా రంగనాథస్వామి కల్యాణోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల జయజయ ధ్వనుల మధ్య, వేదపండితుల మంత్రోచ్ఛరణలతో నేత్రపర్వంగా నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకుని భూ నీలా సహిత చెన్నకేశవస్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా స్వామి వారిని శుద్ధజలం, పంచామృతాలతో అభిషేకించి, ఆలయ ప్రధాన అనువంశిక అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాన్ని పురస్కరించుకుని, స్వామి వారికి అలంకరణతో పాటు, పట్టు వస్త్రాలను బాచిరెడ్డి మంజుల– నరేందర్‌రెడ్డి దంపతులు సమర్పించగా, పుస్తె మెట్టెలను గూడూరు శారద– భాస్కర్‌రెడ్డి, కాసోజు రమేశ్‌చారి– మాధవి దంపతులు అందజేశారు. అనంతరం తిరునగరి వేణుగోపాల్, శ్రీధర్‌ల వేదమంత్రోచ్ఛరణల మధ్య, ముత్యాల తలంబ్రాలతో కల్యాణం నిర్వహించారు. భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాంటేకర్ రాఘవేందర్‌జీ అన్నదానం చేశారు. ఆలయ నిర్వాహకులు వెంకట్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంకటేశ్ గుప్తా ఆధ్వర్యంలో ఉత్సవ ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆమనగల్లులో..

ఆమనగల్లు: పట్టణంలోని శ్రీ వేంకటగిరి వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాసం ముగింపు సందర్భంగా సోమవారం గోదా రంగనాథస్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి గూడ కృష్ణమాచార్యులు తెలిపారు. ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

తుర్కయంజాల్‌లో..

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి తొర్రూర్ రంగనాయకీ సమేత, రంగనాథ స్వామి దేవాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు గోదా రంగనాథస్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అదే విధంగా 14న సంక్రాంతిని పురస్కరించుకుని విశేష పూజలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు.

గ్రామాల్లో క్రీడా సంబురాలు

- పోటాపోటీగా ఆటల పోటీలు
- జెర్సీలు, క్రీడా కిట్ల పంపిణీ



కుర్మిద్దలో టీషర్టులను పరిశీలిస్తున్న సీఐ కృష్ణం రాజు

యాచారం: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో క్రీడా సంబురాలు మొదలయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో యువతను ఆకట్టుకోవడానికి రాజకీయ నాయకులు.. టోర్నీ నిర్వాహకులకు కావలసిన నిధులు, సామగ్రి సమకూర్చేందుకు ముందుకు వస్తున్నారు. క్రీడాకారులకు.. తమ పేరిట జెర్సీలు, క్రీడా కిట్లు అందజేసేందుకు సిద్ధం చేసుకున్నారు. అందులో భాగంగా ఆదివారం కుర్మిద్దలో గ్రీన్ ఫార్మాసిటీ సీఐ కృష్ణంరాజు క్రికెట్ పోటీలను ప్రారంభించారు. సోమవారం... మొండిగౌరెల్లి, నక్కర్తమేడిపల్లి, యాచారం, చింతపట్ల, కొత్తపల్లి, మల్కీజ్‌గూడ తదితర గ్రామాల్లో క్రికెట్ టోర్నీ ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ పోటీలను ప్రారంభించేందుకు ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు, యాచారం, గ్రీన్ ఫార్మాసిటీ సీఐలు నర్సింహరావు, కృష్ణంరాజుతో పాటు.. రాష్ట్ర, జాతీయ స్థాయి ఆటగాళ్లను ఆహ్వానించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

ప్రవేశ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలి



గురుకుల కామన్ ఎంట్రెన్స్ పరీక్ష వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఉపాధ్యాయులు

చేవెళ్ల: పేద, మధ్య తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గురుకుల కామన్ ఎంట్రెన్స్ పరీక్ష పోస్టర్‌ను గురుకుల ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థులకు 5 నుంచి 9వ తరగతుల ప్రవేశాల కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న కామన్ ఎంట్రెన్స్ పరీక్షకు అర్హులందరూ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అన్ని వసతులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు గురుకుల పాఠశాలలను ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు వేళాయే..

కొందుర్గు: మండలంలోని సంజీవపురం చింతల్ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు రంగురంగు విద్యుత్ దీపాలతో ముస్తాబైంది. ఏటా సంక్రాంతి పండుగ సమయంలో బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. ఈ ఏడు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. దేవాలయం మండలంలోని విశ్వనాథ్‌పూర్, వెంకిర్యాల, లక్ష్మిదేవిపల్లి సమీపంలో ఉండటంతో మూడు గ్రామాల ప్రజలు ఉత్సవాల్లో పాల్గొంటారని, మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

పూజా కార్యక్రమాలు..

ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. 14న ధ్వజారోహణం, గణపతి హోమం, శకటోత్సవం, రాత్రికి భజనలు, 15న స్వామివారి అభిషేకం, 16న రథోత్సవం, పల్లకీసేవ, అదే విధంగా దేవాలయ ఆవరణలో వెలసిన మైసమ్మ దేవతకు బండ్లు, బోనాల కార్యక్రమం ఉంటుంది. 17న స్వామివారి కల్యాణం, భజనలు, అన్నదానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, ప్రతాప్ రెడ్డి, బక్కని నర్సింహులు వివిధ పార్టీల ప్రముఖులు హాజరవుతారని తెలిపారు.

పండుగకు ఊరెళ్తే జాగ్రత్త



జగదీష్, సీఐ

మాడ్గుల: పండుగకు సొంతూర్లకు వెళ్లే వారు పలు జాగ్రత్తలు పాటించాలని సీఐ జగదీశ్ సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతిని పురస్కరించుకుని ఊర్లకు వెళ్లే వారు విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లో దాచుకోవాలని, లేదా వెంట తీసుకువెళ్లాలని సూచించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు.. ఇరుగుపొరుగు వారికి చెప్పాలని తెలిపారు.

నేడు ముగ్గుల పోటీలు

కడ్తాల్: సంక్రాంతిని పురస్కరించుకుని గూడూరు నారాయణరెడ్డి జ్ఞాపకార్థం సోమవారం మండల కేంద్రంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు గాంధీనగర్ కాలనీలోని మహాత్మగాంధీ విగ్రహం వద్ద పోటీలు ప్రారంభిస్తామని వెల్లడించారు. విజేతలకు మొదటి బహుమతి రూ.10,116, ద్వితీయ బహుమతిగా రూ.5,116లు అందజేస్తామని, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రదానం



బహుమతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాములు తదితరులు

ఇబ్రహీంపట్నం: సంక్రాంతిని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధి 9,11,12 వార్డుల్లో నిర్వహించిన ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నీ సీజన్– 2లో విజేతగా నిలిచిన జట్లకు మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు, బీఆర్ఎస్ నాయకుడు రాజు ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. విన్నర్‌గా నిలిచిన స్ట్రైక్ వారియర్స్ టీమ్‌కు రూ.22,222 నగదు, రన్నర్‌గా నిలిచిన విరాట్ సేనకు రూ.11,111 నగదు పురస్కారంతో పాటు జ్ఞాపికను అందజేశారు. కౌన్సిలర్ మమత, మాజీ కౌన్సిలర్స్ శంకర్‌నాయక్, రాంరెడ్డి, దయాచారి, కరుణాకర్, శ్రవణ్, జలేందర్, శివ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు



ఇబ్రహీంపట్నం: పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇబ్రహీంపట్నం: దాడులకు పాల్పడిన వారిని కాకుండా ప్రశ్నించే వారిని అరెస్ట్ చేయడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. యదాద్రి భువనగిరిలో బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకుల దాడికి నిరసనగా బీఆర్ఎస్ అధిష్టానం చలో భువనగిరికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు.. గులాబీ శ్రేణులను ముందస్తు అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. అనంతరం ఠాణా ఆవరణలో నాయకులు బైఠాయించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు బుగ్గరాములు ఉన్నారు.

యాచారంలో..

యాచారం: బీఆర్ఎస్ నేతలను యాచారం, గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. భువనగిరిలో కాంగ్రెస్ శ్రేణులు ప్రధాన ప్రతిపక్ష పార్టీ కార్యాలయంపై దాడి చేసి, ఫర్నిచర్‌ను ధ్వంసం చేసిన నేపథ్యంలో.. గులాబీ శ్రేణులు ఆదివారం చలో భువనగిరికి పిలుపునిచ్చారు. దీంతో వారిని పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్లకు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడిచిపెట్టారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న మేయర్ పారిజాత, హాజరైన కార్పొరేటర్లు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో ఆదివారం ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతన కమిషనర్ పి.సరస్వతి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల జారీ పథకాలపై చర్చించారు. ఈ నెల 16 నుంచి 25 వరకు మున్సిపాలిటీలో వార్డు సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని మేయర్ పారిజాత తెలిపారు. నిజమైన అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను కార్పొరేటర్లను కోరారు. ఈ అవగాహన సదస్సులో డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, 32 మంది వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

కాలుష్య రహిత పోస్టర్ ఆవిష్కరణ

కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విడుదల చేసిన వాల్‌పోస్టర్‌ను మేయర్ పారిజాత, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కమిషనర్ సరస్వతి, కార్పొరేటర్లు కార్పొరేషన్ ఆవరణలో ఆవిష్కరించారు. బడంగ్‌పేట కార్పొరేషన్‌లోని అన్ని డివిజన్లలో రోడ్ల పక్కన, బహిరంగ ప్రదేశాలలో చెత్త పారవేయడం కానీ, కాల్చడం కానీ చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూ.5వేల జరిమానాతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, మేనేజర్ బి.నాగేశ్వర్‌రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వి.యాదగిరి, డీఈఈలు యాదయ్య, జ్యోతిరెడ్డి, ఏఈఈ వినీల్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

యువతకు ఆదర్శం.. వివేకానందుడు



కడ్తాల్: వివేకానందుడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

స్వామి వివేకానంద జయంతిలో వక్తలు

కడ్తాల్: భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని, ఆయన బోధనలు, సూక్తులు నేటి తరానికి ఆదర్శమని యువజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ అన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని.. యువత ముందుకు నడవాలని సూచించారు. వివేకానంద జయంతి సందర్భంగా.. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, పీసీసీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు: ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శోభాయాత్ర నిర్వహించారు. ఏబీవీపీ రాష్ట్ర నాయకులు మల్లేశ్, భరత్, మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్, కౌన్సిలర్లు శ్రీకాంత్‌సింగ్, విజయ్‌కృష్ణ, విక్రంరెడ్డి పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం రూరల్‌లో..

ఇబ్రహీంపట్నం రూరల్: యువతకు మార్గదర్శి స్వామి వివేకానందుడని, ఆయన మార్గమే నేటి యువతకు మార్గదర్శి అని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మీపతిగౌడ్ అన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా ఆదిబట్ల మున్సిపాలిటీ కొంగరకలాన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా మీడియా సెల్ కన్వీనర్ అశోక్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మధుసూదన్, మద్ది వెంకట్‌రెడ్డి, గోదాసు కేశవులు తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లులో.. శోభాయాత్ర



ఇబ్రహీంపట్నం రూరల్: కొంగరకలాన్‌లో..

ఆటల్లో గెలుపోటములు సహజం

- నేటి ఓటమే రేపటి గెలుపునకు నాంది
- ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ నిరంజన్‌రెడ్డి



ఇబ్రహీంపట్నం రూరల్: క్రీడాకారులతో చైర్మన్ నిరంజన్‌రెడ్డి తదితరులు

ఇబ్రహీంపట్నం రూరల్: ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని, నేటి ఓటమే రేపటి గెలుపునకు నాంది అని ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ కళమ్మ ఆధ్వర్యంలో ఆదివారం ఆదిబట్లలో సీజన్– 2 ప్రీమియర్ లీగ్ వాలీబాల్ టోర్నీని ఆయన ప్రారంభించారు. మాజీ సర్పంచ్ ఈసీ శేఖర్‌గౌడ్, కోఆప్షన్ సభ్యుడు గోపాల్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్లు శ్రీశైలం, శ్రీకాంత్, రాజు, రజినికాంత్ గౌడ్, శ్రీనివాస్‌చారి, వెంకట్‌రెడ్డి, పాండురంగారెడ్డి ఉన్నారు.

ఉప్పరిగూడలో..

ఇబ్రహీంపట్నం మండల పరిధి ఉప్పరిగూడలో సీజన్– 2 క్రికెట్ టోర్నీని సర్పంచ్‌ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి ప్రారంభించారు. క్రీడాకారులకు క్రికెట్ కిట్లు, డ్రెస్సులు, షూ అందజేసి మాట్లాడారు. మాజీ ఉప సర్పంచ్ నర్సింహరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీశైలం ఉన్నారు.

ఆరోగ్యానికి క్రీడలు దోహదం

కడ్తాల్: ఆరోగ్యానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధి గడ్డమీదితండాలో లక్ష్మణ్‌నాయక్ జ్ఞాపకార్థం జీపీఎల్– 7 క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. మాజీ సర్పంచ్ పాండునాయక్, నాయకులు హీరాసింగ్, రమణ, బన్సీలాల్, తులసీరాం, రమేశ్, రవి పాల్గొన్నారు.

చల్లంపల్లిలో..

మల్లేశ్ జ్ఞాపకార్థంగా సీపీఎల్– 5 క్రికెట్ టోర్నీని కాంగ్రెస్ జిల్లా నాయకుడు చల్లా సురేందర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. క్రీడా పోటీలను గ్రామీణ యువత సద్వినియోగం చేసుకుని, రాణించాలని సూచించారు. శ్రీకాంత్, అశోక్, శ్రీశైలంగౌడ్, మాజీ సర్పంచ్ నరేందర్, యాదయ్య, ప్రవీణ్‌గౌడ్, రాము, మహేందర్, శ్రీనివాస్ ఉన్నారు.

ఎక్వాయిపల్లిలో..



కడ్తాల్: టోర్నీ ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

క్రికెట్ పోటీలను యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికాంత్‌గౌడ్ ప్రారంభించారు. అనంతరం స్థానిక రాయల్ చాలెంజర్ టీంకు జెర్సీలు అందజేశారు. ఇందులో కరుణాకర్, సుమన్, వెంకటేశ్, మధు, రమేశ్, ఆంజనేయులు, మల్లేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
బి. కిరణ్‌కుమార్
9912220386